మరియు పరిశీలన ఈ డబల్‌లాక్ (రెండు తాళాలు) స్మృతి మరియు సేవ ఈ డబల్‌లాక్ అందరి దగ్గర ఉంది కదా! సదా ఈ డబల్‌లాక్ వేసి ఉంచండి. రెండు వైపుల తాళం వేయాలి. అర్ధమైందా! ఒకవైపు వేయటం కాదు. దృష్టి మరియు వృత్తి ఇవి రెండూ ద్వారాలు. రెండింటికి డబల్‌తాళం వేయాలి. గౌరవం అయితే స్థూలంగా, సూక్ష్మంగా చాలా లభించింది. డబల్ గౌరవం లభించింది కదా! దాదీ, దీదీలు మరియు నిమిత్తమైన అక్కయ్యలు ఎలా అయితే మనస్సుతో గౌరవం ఇచ్చారో అదేవిధంగా దానికి ఫలితంగా మేము ఇప్పటినుండి సదా విజయీగా ఉంటాము అని దాదీ, దీదీలందరికీ గౌరవం ఇచ్చి వెళ్ళాలి. కేవలం నోటితో చెప్పటం కాదు, మనస్సుతో అనాలి. ఏం చేస్తున్నారు అని ఒక నెల తర్వాత ఈ ఫోటోలో వారిని చూస్తాను. ఎవరి ముందు దాచినా కానీ బాబా ముందు మాత్రం దాచలేరు. మంచిది.

సదా దృఢసంకల్పం ద్వారా ఆలోచన మరియు కర్మ సమానంగా చేసుకునేవారికి, సదా దివ్యనేత్రం ద్వారా దివ్య ఆత్మికస్వరూపాన్ని చూసేవారికి, ఎక్కడ చూసినా అక్కడ ఆత్మే కనిపించాలి ఇలా అర్ధస్వరూప పురుషార్ధి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమపూజ్యులుగా అయ్యేటందుకు ఆధారం ...... 30-3-83

పరమపూజ్యులుగా, మహానాత్మలుగా తయారుచేసేవారు, శ్రేష్ట పదవిని ప్రాప్తింపచేసే శివబాబా అన్నారు :-

అందరూ మధువనం అనే మహా తీర్ధస్థానానికి కలయిక జరపుకునేటందుకు నలువైపుల నుండి చేరుకున్నారు. ఈ మహాతీర్ధస్థానంలో జరిగే ఈ మేళాకు గుర్తుగానే ఇప్పుడు కూడా తీర్ధస్థానాలలో మేళాలను జరుపుతుంటారు. ఈ సమయంలో చేసిన శ్రేష్ట కర్మలకు స్మృతిచిహ్నాలను చరిత్ర రూపంలో, చిత్రాల రూపంలో, పాటల రూపంలో ఇప్పుడు కూడా చూస్తున్నారు మరియు వింటున్నారు. చైతన్య శ్రేష్టాత్మలు తమ చిత్రాన్ని మరియు చరిత్రను చూస్తున్నారు మరియు వింటున్నారు. ఈ సమయంలో బుద్ధిలో ఏ శ్రేష్ట సంకల్పం నడుస్తుంది? ఒకప్పుడు మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు కూడా ఆవిధంగా అవుతాం మరియు కల్పకల్పాలు మేమే తిరిగి ఆవిధంగా అవుతాం అని భావిస్తున్నారు కదా! ఈవిధమైన “ మరలా మరలా అవుతాం ” అనే స్మృతి మరియు జ్ఞానం ఇక ఏ ఆత్మలకు అనగా మహానాత్మలకు, ధర్మాత్మలకు, ధర్మపితలకు అయినా ఉండదు. కానీ బ్రాహ్మణాత్మలైన మీ అందరికీ ఎంత స్పష్టంగా స్మృతి లేదా జ్ఞానం ఉంటుందంటే 5000 సం॥ల విషయం నిన్నటి విషయం వలె ఉంటుంది. నిన్న ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు ఉన్నాం మరలా రేపు ఆవిధంగా అవుతాం అంటే ఇంత సహజంగా మరియు స్పష్టంగా అనుభవం చేసుకుంటున్నారు. ఎవరైనా ఉంటారా లేక మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం మరియు ఆవిధంగా అవుతాం అంటారా? జడచిత్రాల ద్వారా మీ చైతన్య శ్రేష్ట జీవితం సాక్షాత్కారం అవుతుందా? లేక ఇవి మహారథీల చిత్రాలు అని భావిస్తున్నారా? లేదా మీ అందరివి కూడానా? భారతదేశంలో 33 కోట్లమంది దేవతలకు నమస్కరిస్తారు. అంటే శ్రేష్ట బ్రాహ్మణాత్మల నుండి దేవతలైన మీ వంశం యొక్క వంశం, మరియు వారి వంశం ఇలా అందరికీ పూజ జరగదు కానీ మహిమ అయితే


Created by Universal Document Converter

చేస్తారు. మరయితే వారి పూర్వీకుల పేరు ఎంత శ్రేష్టంగా ఉంటుందో కదా! 9 లక్షలకు కూడా మహిమ ఉంటుంది. 16 వేలమందికి మహిమ ఉంటుంది మరలా 108 మందికి, మరలా 8మందికి కూడా ఉంటుంది. వాటికి ముందు దంపత పూసకు కూడా ఉంటుంది. నెంబరువారీ కదా! మహిమ అయితే అందరికీ జరుగుతుంది ఎందుకంటే భాగ్యవిధాత అయిన తండ్రికి పిల్లలుగా అయ్యారు కనుక ఆ భాగ్యం కారణంగా వారికి మహిమ మరియు పూజ రెండూ జరుగుతాయి. కానీ పూజలో రెండు రకాల పూజ జరుగుతుంది. 1. ప్రేమతో కూడిన విధిపూర్వక పూజ 2. నియమపూర్వక పూజ. రెండింటిలో తేడా ఉంటుంది కదా! కనుక ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఎటువంటి పూజ్య ఆత్మను? ఇంతకు ముందు కూడా చెప్పాను - కొంతమంది భక్తులు ఎవరొక దేవతకు స్నేహంతో విధిపూర్వకంగా మరియు నిరంతరం పూజ చేస్తారు. మరికొంతమంది భక్తులు దేవత కోపగించుకోకూడదు అని పూజ చేస్తారు. కొంతమంది భక్తులు కేవలం చూపించడానికి కూడా పూజిస్తారు. మరి కొంతమంది భక్తి అనే నియమాన్ని లేదా కర్తవ్యాన్ని నిలుపుకోవాలి కదా అనుకుంటారు. మనస్సు ఉన్నా లేకపోయినా కానీ చేయాలి కదా అనుకుంటారు. ఇలా విధిగా భావించి చేస్తారు. ఇలా నాలుగు రకాలైన భక్తులు ఏదొకరకంగా తయారవుతారు. ఇక్కడ కూడా చూడండి - దేవాత్మగా తయారయ్యే వారు, బ్రహ్మాకుమారి, కుమారులుగా పిలవబడేవారు భిన్న - భిన్న రకాలుగా ఉన్నారు కదా!

నెంబర్‌వన్ పూజ్యులు సదా సహజ స్నేహంతో మరియు విధిపూర్వకంగా స్మృతి మరియు సేవ చేస్తారు లేదా యోగి ఆత్మ మరియు దివ్యగుణధారి ఆత్మగా అయ్యి నడుస్తున్నారు. నాలుగు సబ్జక్టులలో విధి మరియు సిద్ధిని పొంది ఉంటారు. రెండవ నెంబరు పూజ్యులు విధిపూర్వకంగా చేయరు కానీ నియమంగా భావించి చేస్తారు. నాలుగు సబ్జక్టులు పూర్తి అవుతాయి కానీ విధి మరియు సిద్ధి యొక్క ప్రాప్తి స్వరూపులుగా ఉండరు. నియమంగా భావించి - నడవాల్సిందే, చేయాల్సిందే అనే లక్ష్యంతో ఎంత నియమమో అంత లాభాన్ని పొందుతూ ముందుకి వెళ్తూ ఉన్నారు. మొదటి నెంబరు వారు మనస్పూర్వక స్నేహంతో స్వతహాగా మరియు సహజంగా తయారు అవుతారు కానీ నియమపూర్వకంగా చేసేవారికి ఒకొక్కసారి సహజంగా మరియు ఒకొక్కసారి కష్టంగా అనిపిస్తుంది. ఒకొక్కసారి శ్రమించవలసి ఉంటుంది మరియు ఒకొక్కసారి ప్రేమ యొక్క అనుభూతి అవుతుంది. మొదటి నెంబరు వారు లవలీనంగా ఉంటారు, రెండవ నెంబరు వారు ప్రేమలో ఉంటారు. మూడవ నెంబరు వారు ఎక్కువ సమయం నాలుగు సబ్జక్టులలో మనస్పూర్వకంగా ఉండరు, కేవలం చూపించడానికి చేస్తారు. యోగంలో కూడా కూర్చుంటారు అది కూడా గొప్పకే కూర్చుంటారు, సేవ కూడా బాగా చేస్తారు కానీ అది కూడా చూపించడానికే. ఎటువంటి సమయమో అటువంటి రూపాన్ని అల్పకాలికంగా ధారణ చేస్తారు. వీరికి బుద్ధి యొక్క తెలివి ఎక్కువగా ఉంటుంది కానీ మనస్సు ఖాళీగా ఉంటుంది. నాల్గవ నెంబరు వారు కేవలం ఎవరూ ఏమీ అనకూడదు అనే భయంతో చేస్తారు. వీరు అవ్వటమే చివరి నెంబరు, వీరు ఇంతకంటే ముందుకి వెళ్ళలేరు కానీ ఎవరూ ఆ దృష్టితో వారిని చూడకూడదు. బ్రాహ్మణులుగా అయితే అయిపోయారు మరియు శూద్ర జీవితాన్ని కూడా వదిలేశారు. కానీ రెండు వైపుల వదల్లేకుండా ఉంటారు. శూద్ర జీవితం ఇష్టం ఉండదు మరియు బ్రాహ్మణ జీవితంలో విధిపూర్వకంగా నడిచే ధైర్యం ఉండదు. అందువలన గత్యంతరంలేక నడుస్తూ ఉంటారు. ఒకొక్కసారి తమ శ్రేష్ఠ జీవితం యొక్క అనుభవం

Created by Universal Document Converter

కూడా చేసుకుంటారు అందువలన ఈ జీవితాన్ని కూడా వదలలేరు, ఇటువంటి వారిని నాల్గవ నెంబరు పూజ్యాత్మ అని అంటారు. కనుక ఇటువంటి వారికి పూజ కూడా ఒకొక్కసారి మరియు భయంతో గత్యంతరం లేని భక్తులుగా చేయాలి తప్పదు కదా అని చేస్తారు. అదేవిధంగా చూపించడానికి చేసేవారికి కూడా పూజ మనస్పూర్వకంగా చేయరు, చూపించడానికే చేస్తారు. ఇలా నాలుగు రకాలైన పూజ్యులను చూశారు కదా! ఇప్పుడు మీరు స్వయం ఏవిధంగా అవుతారో ఆవిధంగానే సత్య, త్రేతాయుగాల ఉన్నత కుటుంబం మరియు ప్రజలు కూడా ఆ నెంబరు ప్రకారంగానే తయారవుతారు మరియు ద్వాపర, కలియుగాలలో భక్తుల మాల కూడా ఆవిధంగానే తయారవుతుంది. నేనెవరు? అని ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి. నాల్గింటిలో ఒకొక్కసారి ఒకదానిలో, మరోసారి మరోదానిలో చక్రం తిరుగుతూ ఉన్నారా? అయినా కానీ భాగ్యవిధాతకు పిల్లలుగా అయ్యారు కనుక పూజ్యులుగా తప్పక అవుతారు. ప్రసిద్ధ అనగా శ్రేష్ట పూజ్యులుగా 16 వేలమంది వరకే నెంబరువారీగా అవుతారు. మిగిలిన 9 లక్షల వారు మాత్రం వెనుక అనగా కలియుగం యొక్క అంతిమ సమయం వరకు ఎంతోకొంత పూజ్యులుగా అవుతారు. అర్థమైందా! మహిమ అయితే అందరికీ జరుగుతుంది. మహిమ పొందడానికి ఆధారం - భాగ్యవిధాత బాబా వారిగా అవ్వటం. మరియు పూజకి ఆధారం - నాలుగు సబ్జక్టులలో పవిత్రత, స్వచ్ఛత, సత్యత మరియు శుభ్రత. ఇటువంటి వారిని బాప్‌దాదా కూడా స్నేహ పుష్పాలతో పూజిస్తారు అంటే శ్రేష్టంగా భావిస్తారు. పరివారం కూడా శ్రేష్టంగా భావిస్తారు. మరియు విశ్వమంతా కూడా ఓహో ఓహో అనే నగాడాను వాయిస్తూ మనస్సుతో పూజిస్తారు. భక్తులు తమ ఇష్టదైవంగా మనస్సులో పెట్టుకుంటారు. మరి ఇటువంటి పూజ్యులుగా అయ్యారా? మన తండ్రి పరమపిత, కేవలం పిత కాదు, పరమపిత కనుక తయారుచేసేది కూడా పరమపూజ్యంగా. పూజ్యులుగా అవ్వటం గొప్ప విషయం కాదు, పరమపూజ్యులుగా అవ్వాలి. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ప్రేమ కారణంగా శ్రమ అనుకోకుండా వస్తున్నారు. ఇప్పుడు ఇక విశ్రాంతిధామానికి వచ్చేశారు కదా! ఇక్కడ తనువుకి మరియు మనస్సుకి రెండింటికీ విశ్రాంతి కదా! విశ్రాంతి అనగా నిద్రపోవటం (సోనా) కాదు. స్వర్ణిమంగా (సోనా) అయ్యేటందుకు విశ్రాంతిలోకి వచ్చారు. బంగారం లాంటి ఆత్మల సాంగత్యం మరియు వాయుమండలం కూడా స్వర్ణిమంగా తయారు చేసేది మరియు ఇక రాత్రి పగలు కూడా స్వర్ణిమంగా తయారు చేసే విషయాలే.

ఈవిధమైన సదా పరమపూజ్య ఆత్మలకు, సదా విధి ద్వారా శ్రేష్ట సిద్ధిని పొందేవారికి, సదా మహాన్‌గా అయ్యి మహానాత్మలను తయారుచేసేవారికి, స్వయాన్ని సదా సహజ మరియు స్వతహా యోగి, నిరంతర యోగి, స్నేహ సంపన్న యోగిగా అనుభవం చేసుకునేవారికి, ఇటువంటి సర్వ శ్రేష్టాత్మలకు, నలువైపుల ఉన్న ఆకారి రూపధారి సమీప పిల్లలకు, సన్ముఖంలో కూర్చుని ఉన్న సాకారి, ఆకారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter